# TELUGU CODE 107
# XII CLASS - 2019-20
# MODEL QUESTION PAPER

**Time: 3Hrs** **Marks: 80**

---

## విభాగం – ఎ

1. ఈ క్రిందివానిలో ఒకదానికి గణవిభజన చేసి,పద్యలక్షణాలతో సమన్వయము చేయండి. 1x 4 = 4 మా.

   i) విరిగె పరాధికార పరపీడిత దు:ఖ కుజంబు తోచెనా

   ii) జాతి మత వర్గ భేదంబు బాతి పెట్టి

2. ఈ క్రింది అలంకారములలో ఒకదానిని లక్షణాలతో సోదాహరణంగా సమన్వయించండి. 1x 5 = 5 మా.

   i) ఉపమాలంకారము ii) ఉత్ప్రేక్షాలంకారము

3. ఈ క్రింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగులోనికి అనువదించండి. 5 మా.

**One of the unique endowments of human being is the internal urge to change thinking for the better. It is this creative urge, which has impelled human kind to alter the given conditions of life to create a civilized order of existence. So long as it is active, the quality of life improves and society grows to higher civilisational levels. When it is inactive, there is stagnation and decay. Thus to be active is to be creative. "Arrested creativity is the real root of the present human crisis. Freedom and creativity are closely related. Together they provide the motive power for human growth and betterment. Freedom is a necessary condition for creativity.**

## విభాగం – బి

4. క్రింది గద్యభాగమును చదివి, పేరా క్రింద ఇచ్చిన ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యములో సమాధానములు వ్రాయండి. **7 x 1=7 మా.**

కాల పరీక్షకు నిలిచిన కమనీయ కావ్యం వాల్మీకి రామాయణం. ప్రశంసించే వారికి, ప్రశ్నించే వారికి కూడా ప్రాచుర్యాన్ని కలిగించిన ప్రాచేతసుడి రచన లోకానికి లోకోత్తర మర్యాద పురుషోత్తముడని పరిచయం చేసింది. కొడుకుగా, సోదరునిగా, భర్తగా, ప్రభువుగానే కాదు. మామూలు మనిషిగా తోటి జీవుల పట్ల చూపవలసిన మానవీయతను ఉన్నత సంస్కారాన్ని రాముని ద్వారా ఉపదేశించింది. రేపటినుంచి నీవే రాజువి అన్నప్పుడు రాముడు ఆనందంతో ఎగిరి గంతులు వేయలేదు. రాజ్యం నీది కాదు, అరణ్యానికి బయలుదేరుమన్నప్పుడు దు:ఖంతో కూలబడనూ లేదు. బతుకును కోతులతో పంచుకోవలసి వస్తే ఆత్మన్యూనతకు లోనవనూ లేదు. అయోధ్యలోనూ భరతుడితో, కిష్కింధలో, విభీషణునితోనూ ఒకే తరహాలో ఉండగలిగాడు.రాముడి కారణంగా "చట్రాతికి కల్గే పావనము" అని బండరాయిలా ఉన్న అహల్య రామపాద స్పర్శతో పావన చరిత అయ్యింది. "అరాతికి రాజ్య సుఖంబు కల్గె" శత్రువర్గ విభీషణునికి రాజయోగం పట్టింది. "తిర్యగ్జాతికి పుణ్యమబ్బె" తిర్యక్కులు అంటే పశుపక్ష్యాదులలో జటాయువు వంటి పక్షికి పుణ్యలోకాలు దక్కాయి. "కపిజాతి మహత్వము నొందె" మొత్తం వానర జాతికే గౌరవం దక్కింది. "బంటు రీతి కొలువునీయవయ్య రామా" అని ప్రాధేయపడ్డాడు త్యాగరాజ స్వామి. పది కొంపలు లేని పల్లెలోనైన రామ మందిరము ఒకటుండి తీరాలని ఆరాటపడే జాతి మనది. "శ్రీరామ" అని రాయనిదే రచనే కాదు, ఉత్తరం ముక్క కూడా మొదలుపెట్టని సాంప్రదాయము మనది. ఈ భూమ్మీద పర్వతాలు, నదులు ఏన్నాళ్ళుకాలం ఉంటాయో అంతకాలం నా కావ్యం ఉంటుంది అని స్థిరంగా ప్రకటించాడు వాల్మీకి.

i) కాల పరీక్షకు నిలిచిన కావ్యం ఏది?

ii) రామాయణం తోటి జీవుల పట్ల చూపవలసిన మానవీయతను, సంస్కారాన్ని ఎవరిద్వారా ఉపదేశించింది?

iii) రాముని పాద స్పర్శతో పావన చరిత అయినది ఎవరు?

iv) "బంటు రీతి కొలువనీయవయ్యా రామా" అని ప్రాధేయపడినదెవరు?

v) రాజయోగం ఎవరికి పట్టింది?

vi) పది కొంపలు లేని పల్లెటూళ్ళో అయినా ఉండితీరవలసినదేది?

vii) ఈ భూమ్మీద పర్వతాలు నదులు ఎంతకాలం ఉంటాయో అంతకాలం నా కావ్యం ఉంటుంది అని అన్నదెవరు?

## విభాగం -సి

5. క్రిందివానిలో ఒక అంశానికి 250 పదాలతో వ్యాసరచన చేయండి **1 x 8 = 8** మా.

i) అవినీతి నిర్మూలన

ii) మాతృభాషలోని మధురిమలు

iii) మేధావులు విదేశీవలసలు

iv) విద్యార్థులు – క్రమశిక్షణ సమర్థనీయమా కాదా?

## విభాగం -డి

6. క్రింది వానిలో ఒకదానికి సందర్భసహిత వాక్యములు వ్రాయండి. **1 x 3 = 3** మా.

i) సుమారు నాలుగు మైళ్ళ వైశాల్యముండెను.

ii) మాకు జరిగిన వైభవం మేమే నమ్మలేనంత విపరీతంగా జరిగింది.

iii) ఎవరి జీవితాన్ని వాళ్ళు చరిత్రగా రాసుకుంటే అది ఆత్మకథ అవుతుంది.

7. క్రింది ప్రశ్నలలో రెండింటికి జవాబులు వ్రాయండి. **2 x 4 = 8** మా.

i) యజమాని తనను నిర్లక్ష్యం చేస్తున్న వైనాన్ని పూర్వ వైభవాన్ని ఎద్దు ఏ విధంగా వివరించింది?

ii) కవిగా, నవలాకారునిగా బాపిరాజు విశిష్టతను వివరించండి.

iii) చార్లీచాప్లిన్ వ్యక్తిత్వాన్ని పాఠ్యభాగం ఆధారంగా విశదీకరించండి.

8. క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థ తాత్పర్యాలను వ్రాయండి. **1 x 6 = 6** మా.

i) తడవే లోరి పుళిందరాజ! చను మధ్యాహ్నంబు దాయంగన
యొ్యడు నీ వేళ శివార్చనంబునకు మాకేకాంతమై యుండగా
బడు నీవుంగడు డప్పి నావుడ వటవీ పంక్తి ప్రచారంబులన్
విడు కోపంబిదె శాంతి గైకొనుము వాగ్వివాదమిం దేటికిన్.

(లేదా)

ii) హరి పెకలించి తెచ్చి విహగాధిపు పైనిడియె న్ముదంబునన్
స్మర హర మౌళి చంద్ర సహజాతము బంధుర గంధ లుబ్ధష
ట్చరణ పరీతమున్ సతత సత్ఫల పోషిత దేవజాతమున్
దరుణ ఫలాశ పుష్ప సముదాయ సమేతము బారిజాతమున్.

9. క్రింది వానిలో ఒకదానికి సందర్భసహిత వాక్యములు వ్రాయండి. **1 x 3 = 3** మా.

i) ఏమిటికింతవంత తరళేక్షణ!

ii) రాత్రికి వచ్చిన చుట్టంలా తిష్ట వేస్తుంది తీరిగ్గా

iii) శబర పొమ్ము నీ చను త్రోవన్

10. క్రింది ప్రశ్నలలో ఒకదానికి **20** పంక్తులలో సమాధానం ఇవ్వండి **1 x 6 = 6** మా.

i) అర్జునుడు కిరాతునితో పలికిన పలుకులు

ii) నగరంలో కురిసే వాన ప్రజలను ఎలా ఇబ్బందుల పాలు చేస్తుంది?

11. క్రింది ప్రశ్నలలో ఒకదానికి సవివరణతో సమాధానం వ్రాయండి. **1 x 8 = 8** మా.

i) ఎక్కడ గొంగళి అక్కడే నాటకంలో అవినీతి తీరును రచయిత ఎలా చిత్రించారు?

ii) పై పంట నాటికలో రైతు ఆర్థిక పరిస్థితులను వివరించండి.

12. క్రిందివానిలో ఒకదానికి వ్యాసరూప సమాధానం వ్రాయండి. **1 x 8 = 8** మా.

i) నాటక లక్షణాలను గురించి వివరించి, ఏదైనా ఒక నాటకాన్ని పరిచయం చేయండి.

ii) శతక లక్షణాలను వివరించి, ఏదైనా ఒక శతకాన్ని గూర్చి వివరించండి.

13. క్రిందివానిలో ఇద్దరు కవులను పరిచయం చేయండి. **2 x 4 = 8** మా.

i) అల్లసాని పెద్దన

ii) శ్రీశ్రీ

iii) తిరుపతి వేంకట కవులు

\#########